క్లుప్తంగా

కనిగిరిలో 10 నామినేషన్లు దాఖలు



నామినేషన్ పత్రాలు అందజేస్తున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: సార్వత్రిక సాధారణ ఎన్నికల్లో భాగంగా బుధవారం పది నామినేషన్లు దాఖలైనట్లు ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాలపర్తి జాన్ ఇర్వీన్ తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మూడవ సెట్ నామినేన్ పత్రాలను దాఖలు చేశారు. అలాగే వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి రెండో సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. దద్దాల నారాయణ వెంట మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు చింతం శ్రీను, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు మూలే గోపాల్‌రెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, కటికల వెంకట రత్నం, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డిలు ఉన్నారు.

☛ టీడీపీ అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తరపున మూడో సెట్ నామినేషన్ పత్రాలను కుటుంబసభ్యులు ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అందచేశారు. పిరమిడ్ పార్టీ తరపున పందిటి అల్లూరయ్య, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ తరపున ఎస్కే అల్లాబక్ష, భారతీయ కాంగ్రెస్ పార్టీ తరపున దేవర పల్లి సుబ్బారెడ్డి, బహుజన సమాజ్‌పార్టీ తాతపుడి ప్రభుదాస్, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా మస్తాన్‌వలి, ఎస్కే సుభహాన్, దొండ్లా రాజారావులు నామినేషన్లను దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు.

పొగాకు అత్యధిక ధర రూ. 283



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో బుధవారం జరిగిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ. 283 పలికింది. ఎం. నిడమానూరు క్లస్టరు గ్రామాలకి చేందిన రైతులు 1066 బేళ్లను వేలాని తీసుకురాగా వాటిలో 943 కొనుగోలు జరగగా, 123 బేళ్ల తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 283 పలకగా, కనిష్ట ధర రూ. 220 పలకింది. సరాసరి రూ. 243. 77 పలికింది. ఈ వేలంలో మొత్తం 35 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

మార్కెట్‌కు అనుగుణంగా గ్రేడింగ్

కొండపి (మర్రిపూడి): పొగాకు రైతులంతా మార్కెట్‌కు అనుగుణంగా గ్రేడింగ్ చేసి బేళ్లను వేలానికి తీసుకొని రావాలని నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ రైతులకు సూచించారు. స్థానిక వేలం కేంద్రానికి బుధవారం పచ్చవ క్లస్టర్ గ్రామ రైతులు 644 బేళ్ళు తీసుకొని రాగా 572 బేళ్ళు కొనుగోలయ్యాయి. 72 బేళ్ళు తిరస్కరించారు. గరిష్ట ధర రూ. 280, కనిష్ట ధర రూ. 218, సరాసరి ధర రూ. 245.01 పలికింది. ఈ వేలంలో 19 మంది వ్యాపారులు పాల్గొన్నారు. ఈ సీజన్‌లో ఇదే అత్యధిక ధర.

ఘనంగా గ్రామోత్సవం

మర్రిపూడి: మండలంలోని కూచిపూడిలో శ్రీ సాయిబాబు ఆలయంలో స్వాములవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అనంతరం స్వాములవారి ప్రతిమలను పల్లకి పై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. కర్నాటి బాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో స్వాములవారికి అభిషేకం చేసి, కోటి నామార్చన కార్యక్రమం నిర్వహించారు.

సామాజిక న్యాయం జగనన్నతో సాధ్యం



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచి పున్నారావు

జరుగుమల్లి: దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన సామాజిక న్యాయం జగనన్నకే సాధ్యం అనే కరపత్రికను జరుగుమల్లి సర్పంచి కసుకుర్తి పున్నారావు బుధవారం ఆవిష్కరించారు. ఆ సంఘ జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పున్నారావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లు ఎత్తి వేయాలని కుట్రలు పన్నుతున్న మోదీతో కూటమితో పాటు, అడ్డగోలుగా ఆంధ్రను విభజించిన కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని ఇండియా కూటమిని ఓడించాలన్నారు. కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. హక్కులను, రాజ్యాంగాన్ని కాపాడు కోవాలని.. దళిత, గిరిజన, బహుజన, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల ఓటర్లకు ఐక్య వేదిక తరపున విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పత్రా బంగారం, మాల యువ సేన జిల్లా అధ్యక్షుడు సురేష్, దళిత నాయకులు సుబ్బారావు పాల్గొన్నారు.

సంక్షేమ రథసారథి సీఎం జగన్



మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



అగ్రహారంలో శ్రీనివాస రెడ్డిని పరామర్శిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

- మంత్రి ఆదిమూలపు సురేష్
- ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన

మర్రిపూడి: సంక్షేమ రథసారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయానికి అంతా అండగా నివాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అబ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కోరారు. మండలంలోని జువ్విగుంట పంచాయతీ పరిదిలోని అగ్రహారం, దళితవాడల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఒంగోలు పార్లమెంట్ అబ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఐదేళ్లల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని చేరువ చేసిన సీఎం జగన్‌మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా ఉండాలన్నారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వానికి తేడా గమనించి ఓటు వేయాలని కోరారు. అనంతరం ప్రమాదానికి గురై మంచం పాలైన అగ్రహారం గ్రామానికి చెందిన నాయకులు ఎనిమి రెడ్డి శ్రీనివాసరెడ్డిని మంత్రి పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డాలి మల్లికార్జున, మాకినేని వెంకట్రావు, బోద రమణారెడ్డి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, మాచేపల్లి నాగయ్య, బోగసముద్రం విజయ భాస్కర్‌రెడ్డి, అలికేపల్లి కోటేశ్వరరావు, ఇనుకొల్లు శ్రీనివాసరెడ్డి, రావులపల్లి నాగరాజు, కె. బ్రహ్మరెడ్డి, డి. వెంకటేశ్వర రెడ్డి, గింజు పిచ్చెయ్య, యల్లమందారెడ్డి, కోటి రెడ్డి, ప్రభుదాస్, ఆరోన్, ప్రమోదు, యు. బాలచెన్నారెడ్డి, నారపనాయుడు, రమణయ్య, కముజుల రమణారెడ్డి, గురిజాల యోబు, కోండ్రు సాల్మన్, బి. నాగేశ్వరరావు ఉన్నారు.

దద్దాల నామినేషన్ విజయవంతం చేయండి

- మున్సిపల్ చైర్మన్ గఫార్
- ర్యాలీగా భారీగా తరలిరండి



మాట్లాడుతున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థిగా దద్దాల నారాయణ యాదవ్ గురువారం భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గఫార్, ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 25న గురువారం ఉదయం 9 గంటలకు డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్ ర్యాలీ స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమవుతుందన్నారు. ర్యాలీ సుగుణా వతమ్మ సెంటర్, నాజ్ సెంటర్, బొడ్డు చావిడి సెంటర్, ఒంగోలు బస్టాండ్, ఓవీరోడ్డు, మీదుగా పామూరు బస్టాండ్ చర్చి సెంటర్ వరకు ర్యాలీ సాగుతుందన్నారు. ర్యాలీలో పట్టణంలోని అన్ని వార్డుల్లోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ అభిమానులు వేలాది సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వాసవీసత్ర సముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ మోహన్‌రెడ్డి, పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు మాలీ యాదవ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు చింతం శ్రీను, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుప గోవర్ధన్ రెడ్డి, ఎస్కే జిలానీ, ఎస్కే ఫయాజ్, మాదాల సుబ్బారావు, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, కంటు గురవయ్య, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, రామనబోయిన శ్రీను, సయ్యద్ రిజ్వానా ఖాలక్, ఎస్కే ఖాశింసా, పెన్నా ఏడుకొండలు, దాసరి మురళీ, జీ అబ్రహంలింకన్, ఎస్కే ఖాజా, శ్రీహరిరెడ్డి, చిన కాశయ్య, రహిమాన్, నాగూర్‌వలి, మదార్‌వలి తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ నామినేషన్ ర్యాలీని విజయవంతం చేయాలని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, పార్టీ మండల అధ్యక్షుడు బి.వెంకటయ్యలు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చి సత్తా చాటాలన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, ముత్యాల భారతీనారాయణరెడ్డి, పార్టీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, బసివి చంద్రశేఖర్, యూత్ మండల అధ్యక్షుడు రమణయ్య, తోట అశోక్, పాల్గొన్నారు.



సీఎస్‌పురంలో మాట్లాడుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



పీసీపల్లిలో మాట్లాడుతున్న బొర్రారెడ్డి

హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ నామినేషన్‌ను విజయవంతం చేయాలని ఎంపీపీ గాయం సావిత్రి, పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి కోరారు. అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలన్నారు.

పామూరు: ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ నామినేషన్ ర్యాలీని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ దద్దాల నామినేషన్ ర్యాలీకి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు. సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్ రెడ్డి, షేక్.గయాజ్, గోవిందయ్య, పాలేటి ప్రేమ్ పాల్గొన్నారు.

పీసీపల్లి: వైఎస్సార్ సీపీ అభ్యర్థి దద్దాల నారాయణ నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలిరావాలని పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి కోరారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలం నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, ఎంపీపీ అత్యాల జపన్య, మూలె కొండారెడ్డి, పిచ్చిరెడ్డి, వేల్పుల రెడ్డి, కోండ్రు నరసింహారావు తదితరులు కోరారు.

వెలిగండ్ల: ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి కోరారు. ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, అనుబంధ సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వైఎస్సార్ సీపీలోకి వలసల పర్వం



కండువా కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



పొన్నలూరు: మంత్రి సురేష్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

- టీడీపీ నుంచి 31 కుటుంబాలు చేరిక


పామూరు: టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి నిత్యం వలసలు పెరుగుతున్నాయి. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం చట్టుమడుగు గ్రామానికి చెందిన గంటా రమణయ్య, గంటా మధు, రుద్రపాటి మాచర్ల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 24 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. నర్రమారెళ్లకు చెందిన ఏడు కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. గుంటుపల్లి సుధాకర్, సుబ్బరామయ్య, కె.నాగేశ్వరరావు, బుజ్జి, నడవ గురవయ్య, నాగార్జున, గంధం మోజెస్, బద్దిపూడి యాకోబు, ప్రభాకర్, సామ్యేలు, ఎబినేజర్, బెంజిమన్, రాజు, ఎలీజా, గంధం నతానియేలుతోపాటు పలువురు పార్టీలో చేరగా వారికి పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్‌లు వైఎస్సార్ సీపీ కండువా వేసి సాదరంగా పార్టీలో చేర్చుకున్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ యేసురత్నం, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, పైడాల వెంకటరెడ్డి, రమణారెడ్డి, గుంటుపల్లి చెంచురామయ్య, నారాయణ, వి.సింహాద్రి, కె.రవి, ఆర్.మాచర్ల, డి.సామ్యేలు, కే.త్రిమోతి, యస్.నాగార్జున, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, సిద్దమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, నీరుకట్టు శ్రీనివాసులు, జె.గోవిందయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు

మర్రిపూడి: మండలంలోని అంకేపల్లి పంచాయతీ పరిధిలోని విజయలక్ష్మి పేట గ్రామానికి చెందిన 10 కుటుంబాలు టీడీపీని వీడి బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్‌లో చేరారు. మండలంలోని జువ్విగుంటలో ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సమక్షంలో పార్టీలో చేరారు. మంత్రి సురేష్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దేవళ్ల తిరుపతయ్య, నీలిశెట్టి రమణయ్య, బత్తుల ఏడుకొండలు, నీలిశెట్టి సుబ్బారావు, పాశం నాగార్జునతో పాటు మరో 5 కుటుంబాలు.. యర్రంశెట్టి వెంకట్రావు ఆధ్వర్యంలో తీర్థం పుచ్చుకున్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక

పొన్నలూరు: మండలంలోని పెదవెంకన్నపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తన్నీరు మహేంద్ర, కుంచాల నరసింహారావు కుటుంబ సభ్యులు 10 మంది బుధవారం టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి మంత్రి సురేష్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలతో పాటు అన్ని వర్గాల్లోని పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం జగన్‌మోహన్ రెడ్డి నిత్యం పని చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటి రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, సర్పంచ్ నవులూరి నరసింగరావు, నవులూరి మధు, నవులూరి ప్రసాద్ పాల్గొన్నారు.



చట్టుమడుగు టీడీపీ వారిని చేర్చుకుంటున్న హుసేన్‌రెడ్డి, రామిరెడ్డి



నర్రమారెళ్ల నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నేతలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

వైఎస్సార్ సీపీలో 35 కుటుంబాలు చేరిక

- పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం
- దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: పట్టణంలోని ఒకటవ వార్డుకు చెందిన టీడీపీ మాజీ కౌన్సిలర్ ఎస్కే రహీం, షంషీర్‌ల ఆధ్వర్యంలో 20 కుటుంబాలు, 11వ వార్డు దేవాంగ నగర్‌కు చెందిన ఎస్కే రసూల్, ఖాశింల ఆధ్వర్యంలో మరో 15 కుటుంబాలు బుధవారం రాత్రి వైఎస్సార్ సీపీలో చేరారు. టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిన వీరిని వైఎస్సార్ సీపీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యరిర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయిలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమిష్టి ప్రణాళికతో పనిచేసి తనను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో యోగయ్య, రసూల్, బాల అంకయ్య, నాయబ్ రసూల్, చాంద్ బాషా, ఫిరోజ్, నజీర్, మదార్‌వలి, అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు, కొండలరావు, బొజ్జా సేతు, శ్రీను, రవితేజా, కళ్యాణ్, మహేష్, కృష్ణా, గురవయ్య, సాల్మన్ బాషా లతో పాటు మరికొందరున్నారు. కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్ అబ్దుల్ గఫార్, సిరుప గోవర్ధన్‌రెడ్డి, దేవకి రాజీవ్, శ్రీరాం సతీష్, పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, నాని తదితరులు పాల్గొన్నారు.



కండువాలు కప్పుకొని మద్దతు తెలుపుతున్న బాలుపల్లె గ్రామస్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని బోయమడుగుల పంచాయతీ బాలుపల్లె గ్రామానికి చెందిన వారు టీడీపీలో చేరిక బూటకమని, తల్లిదండ్రులకు తెలియకుండా పిల్లలకు టీడీపీ కండువాలు కప్పడం బాధాకరమన్నారు. ఈసందర్భంగా బుధవారం సర్పంచ్ బొట్లా చిరంజీవి ఆధ్వర్యంలో బాలుపల్లె గ్రామంలో జరిగిన కార్యక్రమంలో తామంతా వైఎస్సార్ సీపీలోనే ఉన్నామని, ఎన్నికల్లో ఎమ్మెల్యేగా దద్దాల నారాయణయాదవ్, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపిస్తామన్నారు. జి.బాలయ్య, యనమల గురవయ్య పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలు బాగుండాలంటే ఫ్యాన్ రావాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోతుల సునీత

- ఎమ్మెల్సీ పోతుల సునీత

సింగరాయకొండ (మర్రిపూడి): పేదల బతుకులు బాగుండాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్సీ పోతుల సునీత విజ్ఞప్తి చేశారు. సింగరాయకొండ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు కళ్లుగా పరిపాలించిన మంచి మనిషి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని కొనియాడారు. జగనన్న పాలనలో విద్య, వైద్యానికి పెద్ద పీట వేశారన్నారు. పేదలకు సంక్షేమ పథకాల ద్వారా రూ. 2.77 లక్షల కోట్లు అవినీతి రహితంగా అందించారన్నారు. గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా పరిపాలనను గ్రామ స్థాయికి తీసుకుని వచ్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసి సాంకేతికతో కూడిన విద్యను అందిస్తున్నారన్నారు. చంద్రబాబు తన 14 సంవత్సరాల పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టింది ఏమీ లేదని.. చెప్పుకోదగ్గ ఒక్క సంక్షేమ పథకం లేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఇంగ్లిషు మీడియం, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇళ్ల స్థలాలు ఆపడానికి కూడా కోర్టుకు వెళ్లాడని చంద్రబాబు విమర్శించారు. చంద్రబాబు తన పాలనలో ఇచ్చిన 600 హామీల్లో ఒక్కటైనా సక్రమంగా నెరవేర్చాడా అని ప్రశ్నించారు. చంద్రబాబు మాయ మాటలు ప్రజలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. మే 13 జరిగే ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, శ్రీశైలం దేవస్థాన బోర్డు మెంబరు తన్నీరు ధర్మరాజు, జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి పాలకీర్తి పోలమ్మ, షేక్ సలీంబాషా, షేక్ నియాజ్, తన్నీరు భారతి, చిమట శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుతో సంక్షేమ పాలన



ఆలకూరపాడులో పర్యటిస్తున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



జయవరంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్

టంగుటూరు: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్రంలో మరలా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనకు బాటలు వేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని ఆలకూరపాడు, జయవరం గ్రామాల్లో పల్లెపల్లెకు సిద్ధం కార్యక్రమం మంత్రి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ జగనన్నకు ఓటేసి గత ఐదేళ్లలో పొందిన సంక్షేమ పాలనను మళ్లీ తిరిగి తెచ్చుకుందామన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేసి మాట నిలబెట్టుకొని మీ కుంటుంబాల్లో మంచి జరిగిందనుకుంటేనే ఓటు వేయాలని ధైర్యంగా చెబుతున్న నేత సీఎం జగన్ అన్నారు. జగనన్న పాలనలోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని, ఈ ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న యుద్ధం లాంటిదన్నారు. జగనన్న పేదల పక్షాన నిలబడి ఒంటరిగా పోరాడుతున్నారని, ఆయనకు అండగా మనమంతా నిలవాలన్నారు. అమ్మఒడి, రైతు భరోసా తదితర సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే వైఎస్సార్ సీపీ అధికారంలోని రావాలన్నారు. ఎన్ని పార్టీలు, ఎన్ని జెండాలు, ఎన్ని అంజెండాలతో వచ్చినా జగన్ చరిష్మా ముందు నిలబడలేరన్నారు. చంద్రబాబును తిరస్కరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తొలుత పుల్లారెడ్డిపాలెం వద్ద నాయకులు పూలు, హారతులతో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం

నియోజకవర్గంలో శూన్యమని ఆదిమూలపు సురేష్ అన్నారు. గత టీడీపీ పాలనలో రెండు సార్లు ఎమ్మెల్యేగా స్వామి నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదు కేవలం జన్మభూమి కమిటీలతో పేద ప్రజలను నిలువునా దోచుకున్నాడన్నారు. కరోనా సమయంలో ఇంట్లో కూర్చొని పిల్లాడితో ఆడుకున్నాడన్నారు. నియోజకవర్గ ప్రజలను పట్టించుకున్నా పాపాన పోలేదని చెప్పారు. వలంటీర్ల ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడితే, తమ పార్టీ నాయకులు ప్రజలకు కూరగాయలు, నిత్యావసరాలు ఉచ్చితంగా పంపిణీ చేశారన్నారు. తనకు ఎమ్మెల్యేగా ఒక్క సారి అవకాశం ఇస్తే పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతానన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, బిల్లా ఝాన్సీరాణి, ఎంపీటీసీ బుర్ల అనూష, మల్లవరపు కోటి రెడ్డి, శ్రావణ్, గ్రామ అధ్యక్షుడు లింగారెడ్డి సురేంద్రరెడ్డి, మీసాల హరిబాబు, బ్రాహ్మణకాణ వేణు, లక్కంతోటి కృపారావు, తుమ్మా మస్తాన్ బాబు, జెడ్పీటీసీ మన్నం అరుణ కుమారి ఎకా ప్రభాకర్, నూకతోటి రామదాసు, దర్శి రమేష్, వాకా కృష్ణారెడ్డి, మట్టిగుంట అబ్రహం, వల్లంరెడ్డి రమణారెడ్డి, ఆనం సత్యనారాయణ రెడ్డి, పుట్టా వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.